


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్( వార్త 3లో)




# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 29 | జూలై | 2023 | పేజీలు : 10


# ఉగ్ర గోదావరి



- మూడో ప్రమాద హెచ్చరిక జారీ
- రాత్రి 12 గంటలకు 53.60 అడుగుల నీటిమట్టం
- శనివారం ఇంకా పెరిగే అవకాశం
- అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్ ప్రియాంక
- పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న మంత్రి పువ్వాడ

**ఖమ్మం, జూలై 29(మనం బ్యూరో):** భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రంగా ప్రవహిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు వాగులు, చెరువులు పొంగుతుండగా గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువన కడెం, ఎస్సారెస్పీ నుంచి వరద తగ్గినా, స్థానికంగా కురిసిన రికార్డుస్థాయి వర్షాలతో గోదావరికి వరద పోటెత్తున్నది. భద్రాచలం వద్ద నీటి మట్టం శుక్రవారం రాత్రి 7 గంటలకు 52 అడుగులకు, రాత్రి 9కి 53, రాత్రి 10.30 గంటలకు 53.20 అడుగులకు చేరుకున్నది. దీంతో భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. రాత్రి 12 గంటలకు 53.60 అడుగులకు చేరుకుంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 56 అడుగులు దాటొచ్చని అంచనా వేస్తున్నారు.

గోదావరి ప్రవాహం పెరుగుతుండటంతో భద్రాచలం- వెంకటాపురం, భద్రాచలం-ఛత్తీస్గఢ్ ప్రాం తాలకు వెళ్లే రహదారులతోపాటు బూర్గంపహాడ్ మండలంలోని సారపాక-నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, ఇరవెండి-అశ్వాపురం రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర సేవల కోసం ప్రభుత్వం భద్రాచలంలోని బీపీఎల్ స్కూల్ ప్రాంగణంలో హెలికాప్టర్లు సిద్ధంగా ఉంచింది.

మంత్రి పువ్వాడ అజయ్ వరద పరిస్థితులను సమీక్షిస్తున్నారు. విప్ రేగా కాంతారావు అశ్వాపురం, బూర్గంపహాడ్ మండలాల్లో పర్యటించారు. ఇప్పటికే అధికారులు 430 గ్రామాలకు చెందిన ప్రజలను 40 పునరావాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటుచేశారు.

# మున్నేరుకు కరకట్ట కాంగ్రెస్‌తోనే సాధ్యం

- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే నిర్మాణం ప్రారంభిస్తాం
- వచ్చే ఏడాది నుంచి ఈ బాధలు ఉండవు
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మున్నేరు ముంపు ప్రాంతాల్లో పర్యటన



**ఖమ్మం, జూలై 29(మనం న్యూస్) :** మున్నేరుకు కరకట్ట నిర్మాణం అనేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం, పాలేరు నియోజకవర్గ పరిధిలోని ముంపుకు గురైన పెద్దతండా, ఆర్టీసీ కాలనీ, కేబీఆర్ నగర్, బొక్కల గడ్డ, కరుణ గిరి, రాజీవ్ స్వగృహ తదితర ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాధలో ఉన్న ప్రతి ఒక్కరిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించారు. వారి కన్నీటి బాధలను చూసి చలించిపోయారు. వరద ఉధృతికి కొట్టుకొని పోయి మృతిచెందిన సతీష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రూ. 25వేలను సాయంగా 3లో..

# ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

## ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలం



**ఖమ్మం, జూలై 28(మనం న్యూస్) :** వాతావరణ శాఖ అధికారులు పదేపదే భారీ వర్షాలపై సూచనలు చేసినప్పటికీ ప్రజలను అప్రమత్తం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొనానరు. ప్రభుత్వ వైఫల్యం వల్లనే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను, సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరు ఉధృతంగా ప్రవహించడంతో ముంపునకు గురైన ప్రాంతాలను భట్టి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పాలనను పూర్తిగా మర్చిపోయిందని, పరిపాలనకు సంబంధించిన అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని అన్నారు. ఖమ్మం నగరంలోని మున్నేరు వాగు వద్దనున్న వెంగలరావు కాలనీలోని ప్రజలు పడుతున్న భాధను తాను కళ్లారా చూసానని అన్నారు. ఇప్పటివరకు అధికారులు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు జరిగిన నష్టాన్ని కూడా అంచనా వేయలేదన్నారు. కనీసం ముంపు భాదితులను కలసి వారికీ భరోసా కూడా కల్పించకపోవడం అత్యంత 3లో..

# ప్రతిష్టాత్మకం..వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారం

## ఏటేటా నిర్వహణ...విజేతలకు ప్రదానం
## కవుల సృజనాత్మకతకు ప్రోత్సాహం
## బహుమతి పొందిన కథల, కవితల సంకలనం ప్రచురణ
## విశేష సాహిత్య సేవ చేస్తున్న వురిమళ్ల సునంద

**ఖమ్మం, జూలై 28(మనం న్యూస్) :** వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం ప్రతిష్టాత్మకంగా జరుగుతోంది. ఏటేటా నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయి పోటీలో బహుమతి పొందిన కథలు, కవితలను పుస్తకంగా తీసుకురావడం జరుగుతోంది. ఇలా కవుల సృజనాత్మకతకు పదును పెడుతూ, కొత్త కలాలను ప్రోత్సహిస్తూ వురిమళ్ల ఫౌండేషన్ ముందుకు సాగుతోంది. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద ప్రతి ఏటా విశేష సాహిత్య కృషిగావిస్తున్నారు.

వురిమళ్ల ఫౌండేషన్ 2019లో ప్రారంభమైంది. జాతీయ స్థాయిలో వురిమళ్ల శ్రీరాములు సార్మక కథల, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందచేయడం, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాహిత్యసేవ గావిస్తున్న లబ్ధిప్రతిష్టులకు 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారంతో పాటు నగదు బహుమతిని అందించేందుకు నిర్ణయించారు. అంతేగాకుండా పోటీలో బహుమతి పొందిన కవితల, కథలను కలిపి సంకలనంగా తీసుకురావడం ద్వారా మేలైన సాహిత్యాన్ని సమాజానికి పరిచయం చేయాలనే తలంపుతో గొప్ప కార్యక్రమానికి వురిమళ్ల సునంద శ్రీకారం చుట్టారు. అక్షరాల తోవ సాహిత్య సంస్థ సహకారంతో ప్రతిఏటా కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహిత్యకారుల మన్ననలు పొందుతున్నారు. ఈ క్రమంలో ఈ నెల 30 ఐదో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నారు.



వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పురస్కార ప్రదాతలు : భోగోజు ఉపేందర్‌రావు, వురిమళ్ల సునంద (భోగోజు)

### విశిష్ట సాహిత్య సేవ చేస్తున్న వురిమళ్ల సునంద

బహుముఖ సాహిత్య ప్రకియల్లో లబ్ధిప్రతిష్టురాలైన ప్రముఖ కవి, రచయిత్రి వురిమళ్ల సునంద తనదైన శైలిలో సాహత్య సేవ చేస్తున్నారు. ఏటేటా వురిమళ్ల ఫౌండేషన్ కార్యక్రమాలే గాకుండా బాల సాహిత్యాభివృద్ధికి విశేషంగా కృషిగావిస్తున్నారు. తను రచనలు చేయడమే గాకుండా తను పని చేసే చోట విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారిలోని సాహిత్య సృజనాత్మకతను వెలికితీస్తున్నారు. ఇటీవల దమ్మపేట మండలం నాగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో రాయించిన కవితల, కథల, గేయాల పుస్తకాలను ఆవిష్కరింపచేశారు. ప్రతి ఏటా బాలల దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించి బహమతులు అందచేస్తున్నారు. అంతేగాకుండా వివిధ సాహిత్య సంస్థలకు ఇతోధికంగా తన వంతు హార్థిక, ఆర్థిక సాయమందిస్తున్నారు.

### ఇప్పటి వరకు సాహిత్య పురస్కారం పొందిన వారు వీరే...

వురిమళ్ల ఫౌండేషన్ ప్రారంభ సంవత్సరం భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ అందుకున్నారు. 2020లో ప్రముఖ సాహితీవేత్త, ఆంగ్ల ఉపన్యాసకులు కీ॥శే పొత్తూరి వేంకట సుబ్బారావు అందుకున్నారు. 2021లో కవి, రచయిత, అధ్యాపకులు డాక్టర్ దిలావర్ అందుకున్నారు. 2022లో ప్రముఖ కవయిత్రి, గజల్ రచయిత కీ॥శే బైరి ఇందిర అందుకున్నారు. 2023లో ప్రముఖ రంగ స్థల నటులు, నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావు అందుకోనున్నారు.



2019లో భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందుకున్న చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ (భద్రాచలం)



2020లో భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందుకున్న పొత్తూరి వేంకట సుబ్బారావు (ఖమ్మం)



2021లో భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందుకున్న డాక్టర్ దిలావర్ (పాల్వంచ)

### 30న వార్షికోత్సవం-పురస్కారాల ప్రదానోత్సవం

ఈ నెల 30న ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవ సభ జరుగనుంది. ఈ సందర్భంగా భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు నిర్వహకులు అందించనున్నారు. దీంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో బహుమతి పొందిన కథల, కవితలను సంకలనంగా తీసుకొచ్చిన పుస్తకాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, తెలంగాణ సాహితీ రాష్ట్ర బాధ్యులు కె.ఆనందాచారి, సీనియర్ రచయిత, కవి జీవన్, విద్యావేత్త రవిమారుత్, కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం, ప్రముఖ కవయిత్రి, మహిళా భారతి అధ్యక్షురాలు దాసోజు పద్మావతి, ప్రముఖ కవి డాక్టర్ పోతగాని సత్యనారాయణ, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ హాజరు కానున్నారు. కథల, కవితల పుస్తకాన్ని ప్రముఖ కవి, రచయిత కన్నెగంటి వెంకటయ్య సమీక్షించనున్నారు.



ఈ ఏడాది(2023) భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందుకోబోతున్న తాటికొండాల నర్సింహారావు



2022లో భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందుకున్న బైరి ఇందిర (ఇల్లందు)

# పారిశుధ్య చర్యలు చేపట్టాలి

## వరద సహాయక చర్యలపై మంత్రి పువ్వాడ సమీక్ష

**ఖమ్మం, జూలై 28(మనం బ్యూరో):** భారీ వర్షాలు, మున్నేరు వరద అనంతరం పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం టిటిడిసి సమావేశ మందిరంలో అధికారులతో వరద అనంతరం చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్నేరు స్వల్పంగా శాంతించిందని, ముంపు బాధితులకు అన్ని విధాలా ఆదుకోవాలని తెలిపారు. ప్రజా రవాణాను ఎక్కడ ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రమాద స్థాయికి ఉన్న ప్రాంతాల్లో తప్ప క్షేమకరం దారులన్నీ పునరుద్ధరించాలని మంత్రి అన్నారు. వాహనాల రాకపోకలు మూసివేసిన ప్రకాష్ నగర్ బ్రిడ్జి పై రవాణా అనుమతించాలని తెలిపారు. మున్నేరు శుక్రవారం మధ్యాహ్నం నాటికి 21.10 అడుగులు ఉందని, 19 అడుగులకు చేరిన అనంతరం కాల్వొడ్డు మున్నేరు పై వాహనాలు అనుమతించాలని సూచించారు. పూర్తి స్థాయిలో మున్నేరు తగ్గు ముఖం పట్టే వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండలని, వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తతో బ్లీచింగ్ చల్లి, మురుగు తొలగించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా, అన్ని రకాల మందుల నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపై దృష్టి సారిస్తూ, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు సమర్థవంతంగా ప్రజలకు సేవలందించేలా ఉండాలని అన్నారు. సురక్షిత త్రాగునీరు ఎంతో ముఖ్యమైన విషయమని, దీనిపట్ల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలని, అవసరమైన సిబ్బందిని ఇతర మునిసిపాలిటీల నుండి రప్పించాలని అన్నారు. నగరంలో 7 బస్తీ దవాఖానాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందిని చుట్టుప్రక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి విధుల్లో నియమించాలని అన్నారు. క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. సురక్షిత త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, వరద బీభత్సం అనంతరం ఆరోగ్యం, ఇతర సమస్యలు లేకుండా చూడడం అధికారుల ముందు ఉన్న కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం చేపట్టే చర్యలు ప్రజల మంచి కోసమే అని భావించి, ప్రజలు, అధికారులకు సహకరించాలని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, వరద నీటికి భయపడకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేసారన్నారు. వరదల అనంతరం బురద, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సమిష్టి గా పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలన్నారు.

పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం చక్కగా పనిచేసి, ఇబ్బందుల్లో ఉన్న వారి ఇబ్బందులు తొలగించాలన్నారు. ముంపు బాధితుల సహాయానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఇరిగేషన్ సిఇ శంకర్ నాయక్, అదనపు డిసిపి ఏ.ఎస్.సీ. బోస్, జెడ్పి సిఇఓ అప్పారావు, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎసిపిలు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

### వరదలతో ఖమ్మం అభివృద్ధి ఏంటో రుజువయింది

### తొమ్మిది ఏండ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

### బీఆర్ఎస్వి ప్రచార ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



**ఖమ్మం, జూలై 28(మనం న్యూస్) :** వర్షపాతం నమోదుపై వాతావరణ శాఖ హెచ్చరిస్తూనే ఉన్న ముందస్తు చర్యలు చేపట్టడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... 9 సంవత్సరాలలో ఖమ్మం జిల్లాను ఎంతో సుందరంగా తీర్చిదిద్దామని గొప్పలు చెప్పుకుంటున్న స్థానిక మంత్రి మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలను కాపాడడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. తొమ్మిదేళ్ల ఖమ్మం అభివృద్ధి రెండు రోజుల వర్షం తోనే బయటపడిందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కో ఖమ్మం నగరం ఎలా ఉందో ప్రత్యేక తెలంగాణలోనూ అంతే ఉందని విమర్శించారు. వాతావరణ శాఖ ముందే హెచ్చరిస్తున్న మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించకపోవడం దారుణమని అన్నారు. గత రెండు రోజుల నుండి వర్షంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ వారికి ధైర్యం చెబుతూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. బంగారు తెలంగాణలో వర్షాలు వస్తే పడవలేసుకొని తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు. జలగం నగర్ కు చెందిన సతీష్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోతున్న అతన్ని పట్టించుకునే పరిస్థితి లో నేడు ప్రభుత్వం లేదని అన్నారు.ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మున్నేటి పరివాహక ప్రాంతంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని వారికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, వరి నార్లు, మిరప నార్లు పోసిన రైతులకు అండగా నిలిచి వారికి కూడా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వి ప్రచారాల ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యం అని రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో తేటతెల్లం అయిందని అన్నారు.ఎంతో కొంత డబ్బు ముట్ట జెప్పి మళ్ళీ ఎన్నికల్లో గెల్వవచ్చు అనే ఆలోచన తప్ప ముంపు బాధితులకు అండగా ఉండాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు అని విమర్శించారు.వాతావరణ శాఖ హెచ్చరికలను బేఖాతర్ చేసి ప్రభుత్వం మున్నేటి పరిసర ప్రాంత ప్రజలను కాపాడడంలో విఫలం చెందిందని అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అనే పతకం ప్రవేశ పెట్టి నది పరివాహక ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేసి ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఆ విధమైన చర్యలు చేపట్ట కుండ ఎన్నికల హడావిడిలో భాగంగా అధికారుల తరలింపు చర్యల్లో నిమగ్నమై ఉన్నారని విమర్శించారు. ఎఫ్ సి ఐ గోదాం నుండి మున్నేరు వరకు ఉన్న ప్రాంత ప్రజల ఇండ్లలో సామాన్లు వాహనాలు వరదకు కొట్టుకు పోయాయని ఆరోపించారు. పరిస్థితిని తెలుసుకునేందుకు మున్నేరు పరివాహక ప్రాంతంలో పర్యటించగ తనకు అన్ని సమస్యలే ఎదురు అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్ట పోయిన బాధితులకు తక్షణమే 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ.. మున్నేటి పరివాహక ప్రాంత ప్రజలపై ప్రభుత్వం మొద్దు నిద్రవీడాలని ఇప్పటికైనా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర కిసాన్ సైల ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా ఎస్సీ సెల్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్సేల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, నగర సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోజట్ల సత్యనారాయణ, మిక్కిలినేని నరేంద్ర, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, జహీర్ భాయ్, గౌస్, మైనారిటీ సేవాదళ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు, అబ్బాస్ బాయ్, గౌస్, శంకర్ నాయక్, నాయకులు సాదే శంకర్, శ్రీశైలం, మజాయద్దీన్, శ్రీనివాస్, వాషిం తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**ఖమ్మం, జూలై 28(మనం న్యూస్) :** పునరావాస కేంద్రాల్లో ముంపు బాధితులకు భోజన, వసతి సౌకర్యం తో పాటు అన్ని మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, పోలీస్ కమీషనర్ తో నయాబజార్ ప్రభుత్వ పాఠశాల, రామ్ లీల ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం, త్రాగునీరు, వసతులు పరిశీలించి, ముంపు బాధితులతో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భోజనం, సురక్షిత త్రాగునీరు అందించాలన్నారు. పారిశుద్ధ్యం పాటించాలని, టాయిలెట్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రం పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలని, వ్యర్థాలు వెంట వెంటనే తొలగించాలని వారు అన్నారు. పునరావాస కేంద్రం పరిస్థితి చక్కబడే దాకా ఉంటుందని, ఇప్పుడే ఇండ్లకు వెళ్లి, ఇబ్బందులు పడవద్దని వారు అన్నారు. ఇండ్లలో క్రిమికీటకాలు, విష సర్పాలు చేరవచ్చని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు తడి ఉండగా ఆన్ చేయడం లాంటివి చేయవద్దని వారు అన్నారు. తీగలపై బట్టలు ఆరవేయడం చేయకూడదని, విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలోని పునరావాస కేంద్రంలో కలెక్టర్, సిపి లు భోజనం మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన

(మొదటి పేజీ తరువాయి)

దురదృష్టకరమన్నారు. అధికార యంత్రాంగాన్ని ప్రజల కోసం పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు హితవు పలికారు. అధికార యంత్రాంగాన్ని బీఆర్ఎస్ పార్టీ కోసం కాకుండా ప్రజల కోసం పని చేసేలా చూడాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముంపుకు గురైన అన్ని ప్రాంతాల్లో అధికారులు పర్యటించి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు.. వారికి పరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరుకు కరకట్ట

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బాధలను మరో మూడు నెలలు వరకు మాత్రమే ఉంటాయని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరకట్ట నిర్మాణం కాంక్రీటుతో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది వర్షాకాలం లోపు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని సూచించారు. ముంపుకు గురైన కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, నగర ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని నరేంద్ర, దొడ్డా నగేష్, మలీదు జగన్, ఎం.డి. ముస్తాఫా, నాగండ్ల దీపక్ చౌదరి, కొప్పెర ఉపేందర్, పాలకుర్తి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# హక్కులు, బాధ్యతలు సమానంగా నిర్వర్తించాలి

**-పారిశుధ్యం సరిగా లేకపోతే చర్యలు తప్పవు**
**-ఎంపీపీ శకుంతల కిషోర్**



**కారేపల్లి, జూలై 28 (మనం న్యూస్)**;పంచాయతీలలో అధికారులు, ప్రజాప్రతినిధులు తాము నిర్వర్తించాల్సిన హక్కులను బాధ్యతలను సమానంగా నిర్వర్తించాలని అప్పుడే వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన సందర్భంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి ఉందని అదేవిధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలను కాపాడాల్సిన బాధ్యత సైతం ఉందన్నారు. అనేకమంది ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ హక్కులు మాత్రం బలంగా ప్రశ్నిస్తున్నారని బాధ్యతలు విస్మరిస్తున్నారని ఇది ఆరోగ్యకరమైన వ్యవస్థకు సరైనది కాదన్నారు. పంచాయతీలకు ప్రతినెల డబ్బులు వస్తున్నాయని నిర్దేశించిన వాటికోసం ఖర్చు పెట్టాల్సి ఉండగా వాటిని పట్టించుకోకపోవడం వల్ల పంచాయతీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి అన్నారు. కార్యదర్శులు బాధ్యతగా మెలగాలని, గ్రామంలో ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులకు అనువుగా ఉన్న ఈ కాలంలో కార్యదర్శులు పారిశుధ్య కార్యక్రమాలు సరిగా చేపట్టకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణ కల్పించడం, త్రాగునీరు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. రోగాలు వచ్చిన తర్వాత మందులు అందజేయడం కంటే అసలు ఎవరూ రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమైన మార్గమని అన్నారు. డ్రై డే కార్యక్రమాలు ఫోటోలకే పరిమితం కాకుండా పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. వారానికి ఒకసారి నిర్వహించే డ్రైడే యొక్క ప్రాముఖ్యతను కార్యక్రమం జరిగే పరిసర ప్రాంత ప్రజలకు వివరించి వాటిపైన అవగాహన కల్పించి భవిష్యత్తులో అధికారులు డ్రైడే చేపట్టే అవకాశమే లేకుండా చేయాలన్నారు. గ్రామాలలో ఫాగింగ్ మిషన్లు నడిపించాలని, ఫాగింగ్ మిషన్లు మరమ్మతులు చేయించాలని, ఫాగింగ్ మిషన్ లేని పంచాయతీలకు జిల్లా కలెక్టర్ ద్వారా అందించనున్నమన్నారు. గత సంవత్సరం జిల్లా కలెక్టర్ గౌతం కృషితో ఖమ్మం జిల్లా డెంగ్యూ వ్యాధి ప్రభలే జిల్లాల నుంచి పూర్తిగా బయటపడిందని, నిరంతరం వెంటపడి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడంతోనే ఇది సాధ్యమైందన్నారు. ఈసారి సైతం అన్ని శాఖల సమన్వయంతో సింగరేణి మండలాన్ని డెంగ్యూ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు. మండల వైద్యాధికారి సురేష్ సీజనల్ వ్యాధులు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎం పి ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన

**మధిర,జులై 28 (మనం న్యూస్):** మధిర పట్టణంలోని నూతనంగా నిర్మించనున్న విద్యుత్ శాఖ కార్యాలయాని కావలసిన స్థలాన్ని తహసిల్దార్ కృష్ణ, విద్యుత్ శాఖ వైరా డిఈ కృష్ణ శుక్రవారం పరిశీలించారు. మధిర లో విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కి నూతన కార్యాలయం లేక



ఎన్ఎస్పి రేకుల షెడ్డుల్లో తీవ్ర ఇబ్బందుల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన ఆదేశాల మేరకు మధిర విద్యుత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన ఎన్ఎస్పి అధికారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని తాసిల్దార్ కృష్ణ తెలిపారు. ఆయన వెంట జేఏవో రవి వర్మ ,విద్యుత్ శాఖ రూరల్ ఏఈ నాగేశ్వరావు, చెరుపల్లి శ్రీధర్ ఉన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం

**ఏన్కూరు, జూలై 27(మనం న్యూస్):** మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏన్కూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులతో పాటు



దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులకు రోగులను ఆయుర్వేద వైద్యాధికారి జి.శంకర్ పరీక్షించి, మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్యం పట్ల వారికి అవగాహన కల్పించి, కరదీపికలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.విజయ, ఫార్మసిస్ట్ ఎస్.అరుణ, ఎస్ ఎన్ ఓ శైలజ, గ్రామపంచాయతీ కార్యదర్శి కుష, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు: ఏ డిఈ అనురాధ





**మధిర,జులై28(మనం న్యూస్):** కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల మధ్య కూడా విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రజలు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు.గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, విద్యుత్ స్తంభాల మీద చెట్లు పడి లైన్లు తెగిపోవడం, ట్రాన్స్ఫారాల మధ్య అవాంతరాల ఏర్పడటం, జరిగింది. అయినా కూడా వినియోగదారుల ఇళ్లకు విద్యుత్ సరఫరా లో ఏర్పడిన లోపాలు సవరించడం వీటిని ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ మధ్య ఆ శాఖ సిబ్బంది 24 గంటల నిరంత శ్రమతో విద్యుత్ సరఫరా లో ఎదురైనా ప్రతి ఒక్క అవాంతరాన్ని తక్షణం సరిచేసి వినియోగదారులకు ఎక్కడ విద్యుత్ సరఫరాలో లోపం తలెత్తకుండా విద్యుత్ సరఫరా చేసినారు. మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఏ డి ఈ ఎం. అనురాధ నిరంతర పర్యవేక్షణలో మధిర టౌన్ రూరల్ ఏఈలు ఎస్ అనిల్ కుమార్, కే నాగేశ్వరరావు మరియు ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ ఏఈలు జి అనూష, ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో అవాంతరాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా అందించారు.

# కల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళకు కుట్టు మిషను పంపిణీ

**కల్లూరు టౌన్ జూలై 28(మనం న్యూస్):** వైరా పట్టణానికి చెందిన పి ఎం జేఎఫ్ లయన్ డా. కాపా మురళి కృష్ణ బర్త్ డే సందర్భంగా శుక్రవారం కల్లూరు పట్టణ లయన్స్ క్లబ్అధ్యక్షులు దారా సురేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ లయన్ చలువాది నగేష్ కుమార్ పాల్గొని




నిరు పేద మహిళకు ఉచితంగా కుట్టు మిషను అందించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ ఏర్పడిన రోజు కుట్టు మిషన్లు ,రైతులకు పట్టాలు పంపిణీ చేయడం మళ్ళీ 4 రోజుల కే సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ కమిటీ ని అభినందిస్తూ ఆర్ధికంగా సపోర్ట్ అందించిన అధ్యక్షులు దారా సురేష్ ను కొనియాడారు.ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని దీనికి సహాయ సహకారాలు తనవంతుగా అందిస్తానని అన్నారు.అనంతరం ప్రకృతి వనంలో భాగంగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ లంకా అప్పల నాయుడు, ట్రేసరర్ లయన్ రాయల సత్యనారాయణ ,గులివిందల అప్పలనాయుడు,రాయల నాగేశ్వర్ రావు,రమేష్,రాయల మురళి,దారా అనిల్,గుర్రం శ్రీనివాసరావు,కొప్పరపు నరసింహారావు పాల్గొన్నారు

# సర్వసభ సమావేశం...

**మధిర, జూలై 28(మనం న్యూస్) :** గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెండం లలిత అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుతో పాటుగా ప్రభుత్వ అధికారులు ట్రైనీ ఐఏఎస్, ఎండిఓ, తాసిల్దార్ సర్కిల్ ఇన్స్పెక్టర్, వ్యవసాయ శాఖ నీటి పారుదల శాఖ , విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వరద నుంచి ప్రజలను కాపాడా లన్నరు. ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యల కోసం క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగాన్ని అందుబాటులో ఉంచాలని దిశానిర్దేశం చేశారు. భారీ వరదల నుంచి సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నరు. ఇప్పటికే వర్షాలపై పలు డిపార్ట్మెంట్ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారన్న ఆయన లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను హెల్త్, పోలీస్, మున్సిపల్, డిజాస్టర్ అధికారులు సహాయ చర్యలు చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన




జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలన్నారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు క్రమం గా నిర్వహించాలని మరియు వర్షాకాలం ప్రజలు ఎదుర్కునే ప్రతి సమస్యను అధికారులు గుర్తించి ప్రజలకు ఏటువంటి ఇబ్బంది జరగకుండా చూడాలన్నారు. కేవలం ప్రభుత్వం తోనే కాకుండా ప్రజలు కూడ తగు జాగ్రత్తలు పాటించి పరిశుభ్రత పాటిస్తేనే సీజనల్ వ్యాధుల నుండి తప్పించుకోగలుగుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# దశదినకర్మకు మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**కారేపల్లి, జూలై 28 (మనం న్యూస్)**; సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన సీతయ్య భార్య భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది . ఈ విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ శుక్రవారం సీతయ్య కుటుంబం పరామర్శించి



స్థానిక బిఆర్ఎస్ చేత దశదినకర్మలకు ఆర్థిక సాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపిటీసీ 2 జడల వసంత, పదో వార్డు సభ్యుడు షేక్ గౌసుద్దీన్, ఒకటో వార్డు సభ్యుడు గంగరబోయిన సత్యనారాయణ, నాయకులు డొంకెన రవి, ముదిరాజ్ కుల పెద్దమనిషి తురక రాంబాబు, మత్స్యశాఖ అధ్యక్షుడు తురక సాంబయ్య, కార్యదర్శి చింతల సంపత్, పాలిక వీరస్వామి, చింతల కృష్ణ, పందుల సాంబ, బోళ్ల కొమరయ్య, పేర్న వెంకటేశ్వర్లు, పెద్దమ్మ వెంకటనారాయణ, పందుల అశోక్, పెద్దమ్మ శ్రీకాంత్, దిండి సైదులు, గంగరబోయిన మురళి, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపు ఏర్పాటుకు ఆమోదం....



**అన్నపురెడ్డిపల్లి జులై 28 (మనం న్యూస్ ):** మండల పరిధిలో పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో మద్యం షాపుల అనుమతి కోసం శుక్రవారం ఎర్రగుంట రైతు వేదికలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో మద్యం షాపు పెట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని, గ్రామస్తులంతా ఎకగ్రీవంగా సంతకాల సేకరణ రూపంలో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బసవయ్య, ఎంపీటీసీ కాకా లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి రమేష్, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి : తుమ్మల

### అశ్వారావుపేట ఎంఎల్ఏతో భేటి



**దమ్మపేట, జూలై 28(మనం న్యూస్):** అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు తన స్వగ్రామైన తాటి సుబ్బన్న గూడెంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. వారిద్దరు కొద్దిసేపు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యంగా చూడాలని ఎమ్మెల్యే తో అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గండుగలపల్లి,మొండివర్రే పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి

### ఐటిడిఏ పిఓ తో మాట్లాడిన మాజీ మంత్రి తుమ్మల



**దమ్మపేట, జూలై 28(మనం న్యూస్) :** గండుగలపల్లి, మొండివర్రె పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ఐటిడిఏ పిఓకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ చేశారు. గండుగలపల్లి గ్రామంలోమాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పోడు భూముల పట్టాలు అందలేదని గండుగలపల్లి మొండి వర్రీ గ్రామస్తులు శుక్రవారం కలిశారు. స్పందించిన తుమ్మల వెంటనే భద్రాచలం ఐటిడిఏ పిఓ తో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. త్వరలోనే పట్టాలు ఇస్తామని పిఓ చెప్పినట్లు తుమ్మల పేర్కొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛ ఫ్రైడే

**దమ్మపేట, జూలై 28(మనం న్యూస్) :** మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించినట్లు ఎంపీ ఓ రామారావు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎమ్స్ ద్వారా ప్రతి ఇంటిని పరిశీలించి డెంగీ దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకుల్లోని బ్లీచింగ్ పౌడర్ కలిపినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు వర్షాకాలంలో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని అలాగే పాడైన వస్తువులు ఇంటి ఆవరణలో ఉండటంవల్ల నీటి నిల్వలు ఉంటాయని తద్వారా దోమలు వ్యాపించి అనేక రకాల వ్యాధులకు గురికావాల్సి వస్తుందని ఆయన తెలియజేశారు. అందుకే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.



## మైనారిటీ, బీసీ గర్ల్స్ గురుకులాల్లో ఎంపిపి తనిఖీ

### కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవం : ఎంపీపీ జల్లిపల్లి



**అశ్వారావుపేట టౌన్. జూలై 28(మనం న్యూస్):** అశ్వారావుపేట లోని స్థానిక మైనార్టీ, బిసి గర్ల్స్ గురుకుల పాఠశాలను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ. మాట్లాడుతూ నిన్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు గురుకుల పాఠశాలకు వచ్చి అనుమతులు లేకుండా పాఠశాల మొత్తం తిరుగుతూ ఫోటోలు వీడియోలు తీస్తూ ఉపాధ్యాయులు లేకుండా క్లాస్ రూం లలోకి వెళ్లి విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేశారని పేర్కొన్నారు. భోజనం బాలేదు అని తప్పుడు సమాచారాన్ని చెప్పించి కేవలం ప్రభుత్వంపై కావాలనే బురద జల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. బిఅర్ఎస్ ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారనీ, వారు చెప్పినట్టు ఎక్కడా అన్నం లో పురుగులు లేవనీ, నాణ్యమైన సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారని, కూరగాయలు అన్ని కూడా చాలా బాగున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉదయాన్నే జావా, ప్రతిరోజు టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం చిరుధాన్యాలతో చేసినటువంటి పల్లి చెక్క రాగి ఉండ ఇలా రోజుకి ఒక రకమైన స్నాక్స్ ను అందిస్తూ వారి ఎదుగుదలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవటనికి గల కారణం పంచాయతీ కార్మికులు గత 24 రోజుల నుండి సమ్మె చేయడమేనని అన్నారు. నిన్న పడేయడానికి పక్కన స్టోర్ రూం లో పెట్టిన వంకాయలను ఫొటో తీసి కావాలని అరోపణలు చేశారని ఆయన తెలియజేశారు. అలాగే విద్యార్థుల క్లాస్ రూములకు వెళ్లి వారి వసతిని అలాగే వారి ఆహార విధానాలను ఎలా ఉన్నాయని అడగగా విద్యార్థులు మాకు అన్ని రకాల సదుపాయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నాణ్యమైన ఆహారం లభిస్తుంది అని విద్యార్థులు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విధానాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు కావాలనే బురద జల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు జిల్లా అధికార పార్టీ ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు,అశ్వారావుపేట టౌన్ పార్టి ప్రెసిడెంట్ సత్యవరపూ.సంపూర్ణ,మండల నాయకులు మందపాటి.మోహన్ రెడ్డి,బీసీ నియోజక వర్గ నాయకులు లింగిసెట్టి.వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ లో మహిళలపై దాడులను అరికట్టడంలో విఫలం




**సత్తుపల్లి టౌన్, జులై 28 ( మనం న్యూస్ ) :**స్థానిక సత్తుపల్లి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో మహిళలు పట్ల జరుగుతున్న దాడులను అత్యాచారాలను ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహిళా సంఘం నాయకులు ప్రభావతి, ఝాన్సీలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి ఓ గ్రామంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించారు అనంతరం వారిపై సామూహిక లైంగిక దాడులకు పాల్పడిన అక్కడున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ కనీసం ఆ ఘటన పైన ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మోడీ ఈ ఘటన మీద మౌనం విడి మాట్లాడాల ని మహిళల పట్ల రాష్ట్రం లో జరుగుతున్న దాడులను చూసి సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరిస్తున్నప్పటికీ నోరు మెదపని ప్రధాని తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఘటన పై స్పందించి బాధితులను కఠినంగా శిక్షించాలని లేనియెడల మహిళాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, నవిత, రాజ్యలక్ష్మి అనసూర్య, ప్రభావతి ,ఝాన్సీ ,నాగలక్ష్మి, పద్మ, పుష్పావతి, లక్ష్మి ,విజయ, దాన్షిక ,జాన్విక, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత



**కల్లూరు జూలై 28(మనం న్యూస్):** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల శాంతినగర్ కు చెందిన కొత్తపల్లి రానా హుస్సేన్ గత సంవత్సరం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగింది.వ్రృతుడు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ సంస్థ ద్వారా 5 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించారు.ఆ చెక్కును శుక్రవారం మృతుని తల్లి కొత్తపల్లి సుజాతకు విద్యుత్ శాఖ ఏడి యాదగిరి,మండల రైతుబందు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు సమక్షంలో పెనుబల్లి విద్యుత్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామపంచాయతి ఈవో కృష్ణారావు,వార్డు సభ్యులు దార్ల నరసింహారావు, కిషోర్ దత్తు,ఖమ్మంపాటి స్వరూప రమేష్,నాయకులు ఎనుముల శివ,ఉప్పు నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు. నష్టపరిహారం అందించేందుకు కృషిచేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విద్యుత్ శాఖ అధికారులకు,కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోండి

**సత్తుపల్లి జూలై 28(మనం న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకం పొంది ఉన్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు, మండల వ్యవసాయ అధికారి వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు, రైతు బీమా కి అర్హతలు 18-59 సంవత్సరాల మధ్య వయస్సున్న రైతులు ఈ పథకానికి అర్హులని, ఆధార్ ప్రామాణిక ప్రకారం 14.8. .1964, 14. 8. 2005. మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు, ఇంతకుముందు భీమా చేయించుకోని రైతులు తక్షణమే రైతు భీమా చేయించుకోవాలని, మరిన్ని వివరాలకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# వనమాకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

## బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జులై 28 (మనంప్రతినిధి ):** వనమా నాయకత్వంలో అభివృద్ధి అద్భుతం , వనమాకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని బిఆర్ ఎస్ నాయకులు, ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లు, 30 మంది ఎంపిటిసిలు 60 మంది సర్పంచులు, కొత్తగూడెం క్లబ్లో శుక్రవారం ఏర్పాటు మీడియా సమావేశంలో తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వనమా అడ్డదారిలో ఎమ్మెల్యేగా గెలవలేదని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల మద్దతుతో ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తి , రిగ్గింగులు , దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కాదు వనమా అని నాయకులు స్పష్టం చేశారు. వనమాను కొత్తగూడెం నియోజకవర్గంలోని రెండున్నర లక్షల మందికి ప్రజాప్రతినిధి అని గుర్తించుకోవాలని నాయకులు కోరారు. ప్రజాప్రతినిధులనేవారు ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప, అడ్డదారిలో ఎమ్మెల్యే కావాలనే కుట్రలను కొత్తగూడెం ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. చావైనా, రేవైనా కేసీఆర్ నాయకత్వంలో వనమా వెంటే ఉంటామని నాయకులు స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ బాస్ కెసిఆర్ పథకాలు కేసీఆర్ వ్యవహార శైలి పట్ల వనమా టిఆర్ఎస్ పార్టీలో చేరారన్నది నగ్న సత్యమని, బిఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీ , ఎమ్మెల్సీ ఎన్నికలలో అంకుఠిత దీక్షతో పనిచేసి నియోజకవర్గంలో 80 శాతం మంది టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను గెలిపించారని గుర్తు చేశారు. పార్టీ అభివృద్ధి కోసం వనమా ఎనలేని కృషి చేశారని, వనమాపై కేసు వేసిన వ్యక్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో గాని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల్లో గాని, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాత మధు ఎన్నికల్లో గాని, ఆయన ఎలా వ్యవహరించారో ఎటువంటి వ్యతిరేక పాత్ర వహించాడు అందరికీ తెలుసని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఓటమి పాలైన అనంతరం, నాలుగున్నర సంవత్సరాలు కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలను పట్టించుకోకుండా, ఈ నాలుగున్నర సంవత్సరాలు కోర్టు చుట్టూ తిరుగుతూ, ఇతర దేశాలు తిరుగుతూ, కాలం గడిపిన వారు ఎవరో అందరికీ తెలుసని, ముఖ్యంగా టిఆర్ఎస్ అధిష్టానానికి తెలుసని పేర్కొన్నారు. ఓడిన తర్వాత, దమ్ముంటే ప్రజాక్షేత్రంలో ప్రజల ఓట్లతో గెలవాలి. వచ్చే ఎన్నికల్లో తాను గెలిచి శభాష్ అనిపించుకోవాలి తప్ప, అడ్డదారిలో ఎమ్మెల్యే కావాలని కుట్రలు చేయడం అతి దారుణమని వ్యాఖ్యానించారు. నిజంగా ఆయనకు ధైర్యం ఉంటే 6 నెలలలో ఎన్నికలు రాబోతున్నాయని, ప్రజా క్షేత్రానికి వచ్చి దమ్ముంటే గెలిచి తన సత్తా చాటుకోవాలని హితవు పలికారు. జలగం నీ తాటాకు చెప్పులకు భయపడం , వనమాకు అండగా ఉంటాం . కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్తవల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ భూక్యా రాంబాబు, జడ్పీటిసి బరపటి వాసు ,చుంచుపల్లి ఎంపీపీ బాదవత్ శాంతి, సుజాతనగర్ ఎంపీపీ భూక్య విజయలక్ష్మి, పాల్వంచ ఎంపీపీ మడవి సరస్వతి, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ భూక్యాసోన, ఆత్మ కమిటీ డైరెక్టర్ భక్తుల వీరయ్య, సొసైటీ ఛైర్మన్ మండే వీర హనుమంతరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్ యాదవ్, సొసైటీ వైస్ ఛైర్మన్ కూచిపూడి జగన్, సుజాతనగర్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పెద్ద మల్ల ప్రసాద్, చుచుపల్లి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్ సత్తుపల్లి మండల అధ్యక్షుడు ఉమర్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కొట్టి వెంకటేశ్వర్లు,పాల్వంచ మండల అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బలరాం నాయక్, పెద్దమగుడి ఛైర్మన్ మహిపతి రామలింగం, శివాలయం గుడి ఛైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు 25 మంది, 30 మంది ఎంపీటీసీలు, , 60 మంది సర్పంచులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు

# సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు వెంటనే ఇవ్వాలి

## సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఎస్ సి కె ఎస్ సిఐటియు



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (మనంప్రతినిధి):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వవలసిన సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఎస్సీ కేఎస్ ,సిఐటియు ఆధ్వర్యంలో సీఎం పీఎఫ్ రీజినల్ కమిషనర్ కనకమ్మకు కొత్తగూడెం సీఎంపిఎఫ్ రీజనల్ కార్యాలయంలో ఎస్సీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి వినతి పత్రాన్ని అందజేశారు. సీఎం పిఎఫ్ పాస్ పుస్తకాలు రాకపోవడం వలన కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ యొక్క భవిష్య నిధి భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సి ఐ టి యు ఎస్ సి కె ఎస్ నేతలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సీఎం పీఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఎస్ సి కె ఎస్ సి ఐ టి యు నేతలు రీజనల్ కమిషనర్ ను కోరారు. దీనిపై స్పందించిన రీజినల్ కమిషనర్ సింగరేణి యాజమాన్యం చెల్లించవలసిన ఏడు శాతం నిధులను సకాలంలో చెల్లించకపోవడం వల్లనే సీఎం పిఎఫ్ పాస్ పుస్తకాల పంపిణీలో ఆలస్యం జరుగుతుందని పేర్కొన్నారు.7% వాటకోసం సింగరేణి యాజమాన్యానికి లేఖ పెట్టామని వారి నుంచి ఏడు శాతం నిధులు రాగానే సీఎం పిఎఫ్ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని రీజనల్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్సీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సీఎం పిఎఫ్ కు సంబంధించి చెల్లించవలసిన ఏడు శాతం నిధులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారంలో సింగరేణి యాజమాన్యం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి సీఎం పిఎఫ్ సమస్యను పరిష్కారం చేయకపోతే సింగరేణి ఏరియా వ్యాప్తంగా ప్రత్యక్ష ఉద్యమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం పీఎఫ్ సమస్య పరిష్కారం కోసం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఎస్సీ కేఎస్ నిర్వహిస్తున్న పోరాటంలో కాంట్రాక్టు కార్మికులంతా భాగస్వామ్యం కావాలని బి మధు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎస్ సి కె యస్ నాయకులు సూరం ఐలయ్య ,డి వీరన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలోని వరద ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (మనంప్రతినిధి) :** అలుగుబారుతున్న చుంచుపల్లి మండలం పెనుబల్లి వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల. వరద కారణంగా చెరువుకు గండి పడకుండా పరిరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వెళ్లకుండా భారికేడింగ్ ఏర్పాటుతో పాటు నిరంతర పటిష్ట పర్యవేక్షణ ఉండాలని సూచించారు.కొత్తగూడెం మండల పరిధిలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ పియాంక అల. పునరావాస కేంద్రంలో ఏర్పాట్లును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని సందర్శించారు. ఏదేని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు పాము, తేలు వంటి విష జంతువుల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సెల్ఫీలు, ఫోటోలు దిగడానికి సరదా కొరకు ప్రజలు జలపాతాలు, అలుగు పారుతున్న చెరువులు, గోదావరి పరిసరాలకు వెళ్లడానికి వెళ్లకుండా పటిష్ట బందోబస్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, అత్యుత్సాహం ప్రదర్శించి ఎవరైనా జిల్లా యంత్రాంగం ఆదేశాలు విస్మరించి ఫోటోలు, సెల్ఫీలు దిగడం, ఈతలకు వెళ్లడం, చూసేందుకు రావడం చేస్తే అలాంటి వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇలాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర గస్తీ చేపట్టాలని చెప్పారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు, వరదల వల్ల పాఠశాలలకు సెలవులు ప్రకటించినందున పిల్లలు ఇళ్ల నుండి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు.

# అమరుల త్యాగం వృధా కానివ్వం

## – సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (మనంప్రతినిధి) :** ముదిగొండ అమరవీరులకు త్యాగం ఎన్నటికీ వృధా కానివ్వమని వీరుల త్యాగ ఫలితమే నేటి భు పోరాటాలు శ్రీకారం చుట్టిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.స్థానిక మంచికంటీ భవన్ లో ముదిగొండ అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ, 16 సంవత్సరాల క్రితం కర్కశ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం, పోలీసులను ఉసిగొల్పి పోరాటం చేస్తున్న పేదలపై కాల్పులు జరిపి ఏడుగురి మరణానికి కారణం అయిన ఆనాటి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పలేదని అన్నారు. పోరాటాలను అవహేళన చేస్తూ, నిర్భందలకు గురి చేయాలని చేస్తే తగిన గుణపాఠం చెప్పక తప్పదనీ నేటి ప్రభుత్వానికి హెచ్చరించారు. అమర వీరుల త్యాగాలతో మరింత ఉధృతం గా ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యానారాయన, భూక్యా రమేష్, నందిపటి రమేష్ ,రాజారావు, సమ్మయ్య, వై వెంకటేశ్వర్లు, నాజర్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# సహాయక చర్యలలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి



**ఇల్లందు, జూలై 28 (మనం న్యూస్):** వారం రోజుల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు పట్టణ ప్రజలు ఎక్కడ కూడా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. శుక్రవారం వరద సహాయక చర్యల్లో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. 24 గంటలు సహాయక చర్యలు చేపట్టేందుకు మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేక టీములుగా విభజించి ఉంచడం జరిగింది. ఏక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా మున్సిపల్ సిబ్బందికి తెలిపిన వెంటనే అక్కడికి చేరుకొని అట్టి సమస్యను పరిష్కరిస్తున్నారు. అలాగే నేడు ఒకటో వార్డులో రోడ్డుకు అడ్డంగా చెట్టు విరిగి పడింది రెండో వార్డులో డ్రైన్ రోడ్డు లేక వర్షపు నీరు అంతా ఒకే దగ్గర చేరుకున్నాయి. విషయాన్ని కౌన్సిలర్ ద్వారా తెలుసుకున్న ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అక్కడికి చేరుకొని మున్సిపల్ సిబ్బంది చేత చెట్టుని తొలగించి రోడ్డును క్లియర్ చేశారు. రెండో వార్డు లో నూతనంగా మున్సిపాలిటీలో కలిసిన సత్యానారాయణపురం నందు రోడ్డు, కాలువ లేక వర్షపు నీరంతా రోడ్డులోనే ఆగిపోయింది అట్టి ప్రదేశాన్ని పరిశీలించారు. అధికారులతో వెంటనే నీరు తొలగించాలని ఆదేశించారు. వర్షాలు తగ్గగానే రోడ్లు డ్రైనేజీలు వేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ కౌన్సిలర్ వారా రవి, రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దయనీయం.. కడుదుర్భరం

**–20 రోజుల నుంచి పనులు లేక పస్తులు**
**–భారీ వర్షాలు, వరదలతో ప్రజాజీవనం అస్తవ్యస్తం**
**–ప్రభుత్వం తక్షణ సాయంగా 10 వేలు మంజూరు చేయాలని డిమాండ్**



**భద్రాచలం, జూలై 27 (మనం న్యూస్):** 20 రోజులుగా భారీ వర్షాలు, వరదలతో భద్రాచలం ఏజెన్సీలో ప్రజా జీవన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజల పరిస్థితి అత్యంత దయనియంగా కడుదుర్భంగా ఉంది. 20 రోజులుగా ప్రజలకు పనులు లేక కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. రెక్కాడితే గాని డొక్కాలని శ్రామికులకు 20 రోజుల నుంచి పనులు లేక అత్యంత ధీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అధికారులు వరద సమీక్షలు, సమావేశాలతో బిజీగా ఉన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షాలను ఎండగట్టడంలో బిజీగా ఉంది. వర్షాలకు వరదలకు అల్లాడుతున్న ప్రజలను పట్టించుకున్నా దాఖలాలు లేవు. గత సంవత్సరం వచ్చిన వరదలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇప్పటికి కొంతమందికి అందలేదు. వరద సహాయం అంటే వరద తగ్గిన వెంటనే బాధితులకు కొంత ఉపశమనం



కలిగించేందుకు ఇచ్చే తక్షణ సాయం. దానిని కూడా ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్న బాధితుల ఖాతాలోకి జమ చేయకపోవడం, ప్రజల పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధిని గుర్తుచేస్తుంది. వరదలు వస్తున్నాయంటే రేషన్ షాప్ ద్వారా 10 కేజీల బియ్యం ఇవ్వటం కాదు సాయం అంటే. బాధితులకు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఉందని భరోసా కల్పించటం ముఖ్యం. ఆ పనిని ప్రభుత్వం బాధితులకు భరోసా ఇవ్వటంలో విఫలం చెందిందని ప్రజలు విమర్శిస్తున్నారు. భారీ వర్షాలకు వరదలకు పని లేక అల్లాడుతున్న పేద ప్రజలకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు ఆర్థిక సాయం ప్రతి కుటుంబానికి చేయాలని ప్రజలు ,బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## చర్ల మండలంలో పర్యటించిన ఎంఎల్ఏ





**చర్ల, జూలై 28 (మనం న్యూస్) :** చర్ల మండలం గోదావరి ముంపు ప్రాంతాలు తెగడ కొత్తపల్లి లింగాపురం గొంపల్లి గ్రామాలలో ఎంఎల్ఏ పొదెం వీరయ్య పర్యటించారు. గోదావరి నది ప్రవాహం, అక్కడ తీసుకున్నటువంటి చర్యలపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తెగడ మేడివాయి కాలనీ గ్రామస్తులను కలివేరు రైతు వేదికకు, దండుపేట గ్రామస్తులను రాల్లగూడెం ఎంపీపీ ఎస్ స్కూలుకు తరలించగా వారిని ఆత్మీయంగా పరామర్శించారు. వారికి అందుతున్నటువంటి సదుపాయాల గురించి ఆరా తీస్తూ ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆరోగ్య ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య తో పీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మాత భద్రం,కుమార్,ఆవుల పుల్లారావు, శ్రీను,విజయ్ నాయుడు,సుందరి సురేష్,సాల్మన్, ఇర్ప శ్రీను,రాజా గణపతి తదితరులు పాల్గొన్నారు.

## వరద భాదితులకు సహాయంగా –ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ



**భద్రాచలం, జూలై 28( మనం న్యూస్) :** భారీ వర్షాలతో, వరదలతో నష్టపోయిన భాదితులకు ప్రభుత్వ అధికారులతో పాటు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను సహాయక చర్యలలో పాల్గొనాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షురాలు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళశై సౌందర్య రాజన్ ఆదేశించిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. వరదలతో పూర్తిగా ఇల్లు కూలిపోయిన వారికి టార్పాలిన్స్ పంపిణి చేయాలని నిర్ణయించారు. జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలతో పూర్తిగా ఇల్లు కూలిపోయిన వారు, వారి పేర్లను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం రక్త నిధి కేంద్రంలో నమోదు చేసుకొనగలరని, వాటిని పరిశీలించి టార్పాలిన్స్ ను అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు కాంతారావు జిల్లా కోఆర్డినేటర్, వై. సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, టి. సిద్ధులు, ఎ జగదీశ్, చావా లక్ష్మి నారాయణ, బి. హరిచంద్ర నాయక్ పి. దేసప్ప, వై. భానుప్రసాద్, బి.వెంకట రెడ్డి, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.



## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన రేగా కాంతారావు

### వరద ప్రాంతాల్లో పర్యటన

**బూర్గంపహాడ్, జూలై 28 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మండల కేంద్రంలో గల కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుంది అని,మీరేం రంది చెందకండి మేం మీకు ఉన్నాం అని అయన వరద బాధితులకు హామీ ఇచ్చారు. వారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, ఉన్నారు.

## మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ సభ్యులు



**భద్రాచలం, జూలై 28 (మనం న్యూస్) :** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో వన్ వీక్ వన్ ఆక్టివిటీ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ గోలి అమరేందర్ రెడ్డి పిలుపుమేరకు, పర్యావరణ పరిరక్షణ కోసం స్థానిక మార్కెట్ యార్డులో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ ఉమా శంకర్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు .భావితరాలకు ప్రమాదకర విపత్తులు జరక్కుండా ఉండాలంటే చిన్నతనం నుండి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి భావితరాలకు మంచి ఆక్సిజన్ అందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుండు శరత్ ,కోశాధికారి భరత్ కుమార్ ,ఫాస్ట్ ప్రెసిడెంట్ వై సూర్యనారాయణ, జక్కం ప్రసాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి సబ్ రిజిస్టర్ గజ్జల శ్రీధర్,కాంట్రాక్టర్ విష్ణు, మొలకలరమేష్,బోనాల సూర్యనారాయణ,బిల్లి పెల్లి రంగారెడ్డి,గాదె మాధవరెడ్డి, గోళ్ల భూపతి రావు ,దాట్ల శ్రీనివాస్ రాజు, పంజా సునీల్ కాంత్,జయరాజ్ పాల్గొన్నారు

## అయ్యప్ప కాలనీవాసులను పరామర్శించిన ఎమ్మెల్యే వీరయ్య



**భద్రాచలం, జూలై 28( మనం న్యూస్):** భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య భద్రాచలం పట్టణంలోని అయ్యప్ప కాలనీ ముంపు వాసులను గిరిజన అభ్యుదయ భవానికి తరలించగా, వారిని ఆత్మీయంగా పరామర్శించారు. వారికి అందుతున్నటువంటి సదుపాయాల గురించి ఆరా తీశారు. ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస రెడ్డి, సరెళ్ల వెంకటేష్, తరుణ్ మిత్ర, పందాల సరిత తదితరులు పాల్గొన్నారు.

## అత్యావసర సేవలకు హెలికాప్టర్



**భద్రాచలం, జూలై 28( మనం న్యూస్):** భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కు అత్యావసర సేవల గాను తెలంగాణ ప్రభుత్వం హెలికాప్టర్ ను సిద్ధం చేస్తుంది. ప్రజలు ప్రమాదంలో చిక్కుకున్న అత్యావసర వైద్య సేవలకు ఈ హెలికాప్టర్ ను వినియోగించుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు.

## గోదావరి ఉధృతిని పరిశీలించిన జెడ్పీటిసి



**బూర్గంపహాడ్, జూలై 28 (మనం న్యూస్):** మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ఎస్.సి. కాలనీ లో బూర్గంపహాడ్ లో లోతట్టు ప్రాంతాలను జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శుక్రవారం పరిశీలించారు. ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని నీట మునిగిన ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు,. నీటి మట్టం తగ్గేవరకు ప్రజలు అధికారులు అప్రమత్తం గా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలోసర్పంచులు, ఉప సర్పంచులు, పోలీస్ శాఖ అధికారులు, మండల నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో పర్యటించిన ఐటిడిఏ పిఓ



**బూర్గంపహాడ్, జూలై 28 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రాజెక్టు అధికారి 'ప్రతిక్ జైన్' పర్యటించి వరద ప్రాంతాన్ని పరిశీలించారు. మండల అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఆయనతో పాటు స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎస్ఐ సంతోష్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, గ్రామ యువ నాయకుడు గోనెల నాని ఉన్నారు.

# వరదలను సమర్థంతంగా ఎదుర్కోండి

## జిల్లా కలెక్టర్, అధికారులను అభినందించిన సి ఎస్



**భద్రాచలం, జూలై 28( మనం న్యూస్ )**గోదావరికి ఎగువ నుండి వస్తున్న 15.5 లక్షల క్యూసెక్కుల నీరు వల్ల శుక్రవారం 60 అడుగులకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లుతో జిల్లా యంత్రాంగం సర్వ సిద్దంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వరద సహాయక చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లుతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి వరద సహాయక చర్యల ప్రత్యేక అధికారి, ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 30 గ్రామాలు, 45 అవాసాలకు చెందిన 1593 కుటుంబాలకు చెందిన 4987 మందిని 22 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. పునరావాస కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 9 చోట్ల రహదారులపై నీరు చేరడం వల్ల రవాణా సేవలు నిలిపివేసామని రేపటి వరకు రవాణా సేవలు పునరుద్ధరణ జరుగుతుందని చెప్పారు. అంతే కాకుండా నది పరివాహక మండలాల్లో నిత్యావసర వస్తువులు సాకుతో సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వరద సహాయక చర్యలను సీఎస్ అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, ఇరిగేషన్ సిఈ వెంకటేశ్వర రెడ్డి, ఎస్ ఈ వెంకటేశ్వర రెడ్డి, ఈ ఈ రాంప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ శిరీష, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, డిఆర్వో అశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం చేయాలి..

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..
## వరదల వలన మండలంలో భారీ నష్టం..
## ముంపు ప్రాంతాలలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు...

**కరకగూడెం జులై 28 (మనం న్యూస్):** కరకగూడెం మండలం లోని నర్సంపేట కాలనీ, వెంకటరాంపురం, రఘునాథపాలెం, బర్లగూడెం, పద్మాపురం, అనంతారం,రేగుళ్ల, తుమ్మలగూడెం, చొప్పాలా గ్రామాలలో పర్యటించి వరద ముంపు ప్రాంతాలను, తెగిపోయిన బ్రిడ్జిలను,రోడ్లను, చెరువులను, కూలిపోయిన పూరి గుడిసెలను, వరి పొలాలను కరకగూడెం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.అధిక వర్షాల వలన మండలంలో వరదలు వచ్చి చాలామంది నష్టపోయారన్నారు. మండలంలోని బ్రిడ్జిలు,రోడ్లు,చెరువులు తెగిపోయాయని, పూరి గుడిసెలు పూర్తిగా పడిపోయాయని రైతుల వరి,మిర్చి నార్లు,పంట పొలాలు కొట్టుకుపోయాయని తెలియజేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలని సూచించారు.అలాగే వరదల వలన ఇల్లులు కూలిపోయిన వారికి కొత్త ఇల్లులు మంజూరు చేయాలని,వరి మిర్చి నార్లు పొలాలు కొట్టుకుపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎవరు అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ,ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘాల జిల్లా అధ్యక్షులు బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, పినపాక నియోజకవర్గం యూత్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి నితిన్, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు ఎర్ర సురేష్ , మండల కార్యదర్శి షేక్ రఫీ, మండల నాయకులు దెంచనాల రాజేంద్రప్రసాద్, చెన్నూరి రవీందర్, గోగు కిరణ్ కుమార్, గాంధర్ల నరేష్, కోటేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# వరద సహాయ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలి



**చర్ల, జూలై 28 (మనం న్యూస్ ):** బి ఆర్ ఎస్ పార్టీ చర్ల మండల నాయకులు, కార్యకర్తలు అందరూ మండలంలో సంభవిస్తున్న గోదావరి వరదలు దృష్టిలో వుంచుకొని జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు మాజీ ఎమ్మెల్సీ - భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జి బాలసాని లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు సుబ్బంపేట గ్రామం మొదలుకొని పర్ణశాల రాళ్లగుడెం వరకు పార్టీ కేడర్ అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ స్థానిక వరద పరిస్థితిని అంచన వేసుకుంటు మండల అధికారులకు,పార్టీ మండల నాయకత్వం కి ఏమైనా సమస్యలు వుంటే వెంటనే తెలియ చేసుకుంటూ గత అనుభవాలను దృష్టిలో వుంచుకొని గత సంవత్సరం ఎలాగైతే సహాయ సహకారాలు అందచేసి ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారో అదేవిధంగా ఇప్పుడు కూడా వప్రజలకి అండగా ఉంటూ మనోధైర్యం కల్పించి పునరావాస కేంద్రాలకు తరలించగలరు. అదే విధంగా ఒక వైపు పంచాయతీ కార్మికులు సమ్మెలో వున్న చర్ల పట్టణంలో ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలలో 24 గంటలు పర్యటిస్తూ ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా అహర్నిశలు కృషిచేసిన చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావుకి మండల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ముందుచూపుతో అధికారులను అప్రమత్తం చేస్తూ మండల ప్రజల మన్ననలు పొందుతున్న జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్ల కు మండల కమిటీ తరుపున అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోలిన లంకరాజు, ప్రచార కమిటీ కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, గోమ్ముగూడెం సర్పంచ్ పోడియం మురళి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, ఎడ్ల రామదాసు, పోలి బోయిన నాగేశ్వరరావు, రేగళ్ళ సుధాకర్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ పంజా రాజుపాల్గొన్నారు.

# ఇమ్మటి రాజేశ్వరి భౌతిక దేహానికి జెడ్పీటిసి నివాళి



**బూర్గంపహాడ్ జులై 28 (మనం న్యూస్):** నాగినేని ప్రోలు రెడ్డిపాలెం పంచాయతీ లో గల మాజీ ఉప సర్పంచ్ ఇమ్మటి రాము తల్లి ఇమ్మటి రాజేశ్వరి మరణించిన విషయం తెలుసుకున్న జెడ్పీటిసి శ్రీలత వారి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితో పాటు స్థానిక సర్పంచ్ భూక్యా శ్రావణి, ఉప సర్పంచ్ యడమ కంటి ఝాన్సీ, గ్రామ కమిటీ అధ్యక్షులు మేడం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుల వెంకటేశ్వర రెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు బిజ్జం శ్రీనివాస రెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి (సాక్షి ) మండల ఎస్సి సేల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కుందురు పెద్ది రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రెడ్డం రామకృష్ణ రెడ్డి, దుప్పటి రమణయ్య, యముడ బత్తిన రామకృష్ణ, మడమంచి నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ వసంత భూక్యా శివ, యడమాకంటి శివ రెడ్డి, చక్క నరసింహ రావు, సత్తెనపల్లి నరసింహారావు, కొలురు రాజు, యూత్ నాయకులు యారం వెంకట రెడ్డి, సుభాని, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు నివాళులు అర్పించారు

# మోతే గ్రామంలో రోడ్డుపై వరద



**బూర్గంపహాడ్, జూలై 28 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మోతే గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న సమ్మక్క సారక్క గద్దెల చుట్టూ రెండు అడుగులు మేరకు గోదావరి వరద నీరు చేరుకుంది. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు భద్రాచలం గోదావరి నీటి మట్టం 51 అడుగులు చేరగా మోతే గ్రామంలో గల ప్రధాన రహదారిపై గోదారి వరద ప్రవహిస్తోంది. మోతే గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జనసేన పార్టీ నాయకులు కోడె బోయిన రవి పటేల్ అన్నారు. శుక్రవారం రాత్రికి 55 నుండి 60 అడుగులు గోదావరి వరద వచ్చే అవకాశమున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన కోరారు.

# వరద బాధితులకు సహాయం అందించడానికి జిల్లా యంత్రాంగం సిద్ధం: కలెక్టర్



**భద్రాచలం, జూలై 28 (మనం న్యూస్ ) :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం రాత్రికి 58 నుంచి 60 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉంది. జిల్లా అధికార యంత్రాంగం సహాయ చర్యలు అందించడానికి సిద్ధంగా ఉంది. జిల్లావ్యాప్తంగా 40 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 4,900 మందినీ సురక్షిత కేంద్రాలకు తరలించాము. అత్యవసర పరిస్థితుల్లోమూడు ఎన్డీఆర్ఫ్ బృందాలు ఒక ఆర్మీ హెలికాప్టర్ అందుబాటులో ఉంచాం అని తెలిపారు రాత్రికి 60 అడుగులు వచ్చిన జిల్లా యంత్రంగా సర్వం సిద్ధం ఉన్నట్టు పేర్కొన్నారు.

# 50 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు



**చర్ల జులై 28( మనం న్యూస్ ) :** చర్ల మండలంలోని గోదావరి చుట్టు ప్రక్కల వున్నా గ్రామాలకు వరద ఉధృతి గంట గంటకు పెరుగుతునందున చర్ల మండలంలోని గోదావరి ముంపు ప్రాంతం అయినా వీరాపురం గ్రామం లోని దాదాపు 50 కుటుంబాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించిన చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, ఉపాధ్యక్షులు పోలిన లంకరాజు, ప్రచార కమిటీ కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, కార్మిక విభాగం నాయకులు ఇర్ప వసంత్, యూత్ కార్యదర్శి నేర్రబోయిన చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ పంజా రాజు, పాల్గొనడం జరిగింది.



# పునరుద్ధరణ పునరావాస చర్యలు చేపట్టాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా**

**– వరద బాదితులకు రూ.25వేల తక్షణ సాయం అందించాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (మనంప్రతినిధి) :** జిల్లా వ్యాపితంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లు కోల్పోయిన పేదలకు పునరావాసం, గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ద్వంసమైన రోడ్లు, డ్రైనేజీలు, కాల్వలను పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో భారీ వర్షాలు, వరదల మూలంగా రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు ద్వంసమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రధాన రహదారులు సైతం కోతకు గురై రాకపోకలను తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ప్రత్యేక నిధులు మంజూరు చేసి పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్తీలు, గ్రామాలు మురికి కూపాల్లా మారాయని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో అత్యవసర సిబ్బందిని నియమించి యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని డిమాండ్ కోరారు. వరదలు, వర్షాలకు వేలాది పేదల ఇండ్లు నేలమట్టమై నిరాశ్రయులుగా మారారని, దిక్కుతోచని స్థితిలో ఉన్న బాదితులకు తక్షణ సహాయంగా రూ.25 వేల ఆర్ధిక సాయం అందించడంతోపాటు గృహలక్ష్మి పథకం ద్వారా పక్కా గృహాల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యం లోపించి ప్రజలు రోగాల భారినపడే ప్రమాదం ఏర్పాడిందని, వైద్యశాఖను అప్రమత్తం చేసి ఉచిత వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని, అదేవిదంగా పక్కాగృహాలు మంజూరు చేయాలని కోరారు.

# విద్యాహక్కు చట్టం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె.ఫహీమ్**

**– కార్పోరేట్ విద్యా సంస్థల్లో చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (మనంప్రతినిధి) :** విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్పోరేట్ విద్యాసంస్థలకు పరోక్షంగా సహకరిస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె. ఫహీమ్ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో శుక్రవారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు విద్యను చేరువ చేసేందుకు రూపొందించిన విద్యాహక్కు చట్టాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, ప్రసంఘాలకు, ప్రకటనలకే ఈ చట్టం పరిమితమవుతోందన్నారు. అనేక పాఠశాలలు, వసతిగృహాల్లో కనీస సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. నీటి సమస్య, మరుగుదొడ్లు, తరగతి గదులు, అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందన్నారు. సౌకర్యాలు లేకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు స్వస్తిచెప్పి ఇంటిదారిపట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పుకుంటూ ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటు చేసిన గురుకులాల్లో సమస్యల వలయంగా మారాయని, విద్యా సిబ్బందిని నియమించకుండా, కనీస సదుపాయాలు కల్పించకుండా గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆశ్రమాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దశలవారి ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ యు.హరీష్, జిల్లా నాయకులు షాహెద్, అజీత్, సృజన్, పవన్సాయి, వంశి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాలను దోపిడీ కేంద్రాలుగా మార్చారు : పిడిఎస్యు



**ఇల్లందు, జూలై 28 (మనం న్యూస్) :** విద్యాలయాలను దోపిడీ కేంద్రాలుగా మార్చి విద్యార్థులకు సమాజానికి సంబంధాలు లేకుండా విద్యార్థి సంఘాలను మీడియాను విద్యాసంస్థల్లోకి రావద్దని అధికారులు ఆదేశాలను తీసుకురావడం సరైంది కాదని తక్షణమే వెనక్కి తీసుకోవాలని పి డి యస్ యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్,పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సంధ్య, కాంపాటి పృధ్వీ డిమాండ్,చేశారు. విద్యాసంస్థలలో ఒకపక్క ఆత్మహత్యలు, యు టీజింగ్ ,ర్యాగింగ్, విద్యార్థినీల మీద వేధింపులు, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరుగుతుంటే విద్యార్థి సంఘాలను,మీడియాను రావద్దనడం లో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలోనే మెడిసిన్ విద్యార్థుల మీద ప్రేమ ఉన్మాదదాడులు,ఆత్మహత్యలు,మైనర్ విద్యార్థుల మీద సైతం అగైత్యాలు జరుగుతుంటే పరిష్కరించాల్సిన విద్యాశాఖ అధికారులు విద్యార్థి సంఘాలు రావద్దని అధికారులు ఆదేశాలు చేయడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ఆదేశాలను విద్యాసంస్థల్లోకి తీసుకువచ్చి విద్యాసంస్థలను దోపిడీకి అనుకూలంగా మార్చుకొని కోట్ల రూపాయలు దోచుకోవడం కోసమే ఈ ఆదేశాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు, నోట్ బుక్స్,ఖాలీ టీచర్ పోస్టులు లాంటి సమస్యలు పరిష్కరించాలని గొంతెత్తే విద్యార్థి సంఘాలను రావొద్దని విద్యాశాఖ అధికారి దేవసేన మాట్లాడడంలో అర్థం లేదని తెలిపారు. పాఠశాలల అభివృద్ధి కోసం మన ఊరు మనబడి పథకం కింద 7వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి కేవలం 490 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేయడం సరికాదని తక్షణమే ఏడు వేల కోట్ల రూపాయలను పాఠశాలల అభివృద్ధికి ఎటువంటి అవినీతికి తావివ్వకుండా మంజూరు చేసి పాఠశాలల అభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు.విద్యార్థి సంఘాలను నిలుపుదల చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యారంగా అభివృద్ధిలో చూపించాలని, ప్రభుత్వ పెద్దల ఆశీస్సులను పొందడం కోసం విద్యాసంస్థలలో రాజకీయ రంగు పులమడం సరికాదని విమర్శించారు. తక్షణమే ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడిఎస్యు నాయకులు బి.సాయి, తరుణ్, గంగాధర గణేష్ తదితరులు పాల్గొన్నారు....

# మానవత్వం చాటుకున్న ప్రభుత్వ వైద్యులు రేవంత్

## పునరావాస కేంద్రంలోని 48 మందికి దుప్పట్లు పంపిణీ



**ఆళ్లపల్లి, జూలై 28(మనం న్యూస్):** భారీ వర్షాలకు వచ్చిన వరదల కారణంగా ఇండ్లు నీట మునగడంతో మండల కేంద్రంలోని అనంతోగు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న వివిధ గ్రామాల కు చెందిన 48 మంది గోత్తి కోయ గిరిజకు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రేవంత్ వారి నాన్న రామ్మోహన్ రావు దుప్పట్లను పంపిణీ చేశారు .అనంతరం వారికి పులిహార భోజనాన్ని ఏర్పాటు చేశారు. మండల కేంద్రానికి చెందిన వ్యాపారి మహమ్మద్ అబ్దుల్ హకీమ్ పునరా వాస కేంద్రంలోని వారికి క్వింటా 50 కేజీల బియ్యం సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాదియా సుల్తాన్, ఎంపీడీవో ఎం రామారావు, ఎంపీవో, స్థానిక సర్పంచ్ సమ్మక్క, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్లను సందర్శించిన మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి



**ఇల్లందు, జూలై 28 (మనం న్యూస్) :** కొమరారం, గుండాల మండలం లోని పోలీస్ స్టేషన్ల లను శుక్రవారం మల్టీ జోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా.వినీత్.జి తో కలిసి గుండాల,కోమరారం,ఇల్లందు పోలీస్ స్టేషన్ల ను సందర్శించారు.మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరద ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వరద ముంపుకు గురైన బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలనితెలియజేశారు.గుండాల మండలం ముత్తాపురంలో వరదల్లో చిక్కుకున్న 12 మందిని కాపాడిన 05గురు ఈతగాళ్లను ఐజీ ఈ సందర్భంగాఅభినందించారు.వారికి నగదు రివార్డులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి రమణమూర్తి,ఇల్లందు సిఐ కరుణాకర్,గుండాల సిఐ రవీందర్,గుండాల ఎస్సై రాజశేఖర్,కొమరారం ఎస్సై గిరిధర్ రెడ్డి. సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోర్జరీ కేసులో విచారణకు కోర్టు ఆదేశం...

**అశ్వాపురం జూలై 28( మనం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీలో నివాసముంటున్న బారాజల కర్మగార ఉద్యోగి సోమందుల వెంకటేశ్వర్లు అతని స్నేహితుడైన వినయ్ సాగర్ లు 30 సంవత్సరాలుగా భారజల కర్మాగారంలో ఉద్యోగులు. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది.దీంతో వారిరువురు ఒక స్థిరాస్తిని కొనుగోలు చేశారు. అందులో భాగంగా బయ్యారం మండల పరిధిలోగ ల గంధం పల్లి లో సర్వేనెంబర్ 59 లో జాగర్లమూడి శ్రీకాంత్ వద్ద ఎకరం భూమిని కొనుగోలు చేశారు. కొంతకాలం తర్వాత వినయ్ సాగర్ తన పార్ట్నర్ అయిన సోమందుల వెంకటేశ్వర్లుకు తెలియకుండా అతని సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆ భూమిని 2011లో వేరొకరికి విక్రయించాడు. ఇరువురి పొత్తుల కొనుగోలు చేసిన భూమి విషయంలో తాను మోసపోయానని గ్రహించిన సోమందుల వెంకటేశ్వర్లు మణుగూరు కోర్టులో ఒక ప్రైవేటు పిటిషన్దాఖలు చేశారు. స్వీకరించిన కోర్టు ఫోర్జరీ కేసులో వినయ్ సాగర్ పై విచారణ చేపట్టాలని అశ్వాపురం ఎస్ హెచ్ ఓ కి ఆదేశాలు జారీ చేసింది.

# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రేగా...



**అశ్వాపురం జులై 28( మనం న్యూస్):** పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి వరదలు రావడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు తరలించారు. అమ్మగారిపల్లి. బట్ట వారి గుంపు ఆ ప్రాంతాల ముంపు బాధితులను మిట్ట గూడెం జడ్పీ హైస్కూల్ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. శుక్రవారం ఈ కేంద్రాన్ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే సందర్శించి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రథం గుట్ట వద్ద ఉన్న పంప్ హౌస్ ఇంటెక్ వెల్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులోచన వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం అమ్మగారి పెళ్లి సర్పంచ్ నిట్టగూడెం సర్పంచ్ పరిశిక రాజమ్మ వివిధ మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



**కారేపల్లి, జూలై 28 (మనం న్యూస్)** ;జిల్లావ్యాప్తంగా గత వారం రోజులుగా తుఫాను వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు సింగరేణి మండలంలో వేలాది ఎకరాలలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందజేయాలి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. శుక్రవారం కారేపల్లి ఆయన మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి, మిర్చి పంటలు వేసి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి తుఫాను మూలంగా నష్టపోవటం జరిగిందన్నారు. గ్రామపంచాయతీల పాలన అస్తవ్యస్తంగా తయారయ్యి దుర్గంధం వెదజల్లుతుందని, పరిస్థితి ఇలాగే ఉంటే పారిశుద్ధ్యం లోపించి ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ క వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సింగరేణి మండల సహాయ కార్యదర్శి కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి అండగా నిలిచిన ఎంఎల్ఏ సండ్ర



**సత్తుపల్లి టౌన్, జులై 28 ( మనం న్యూస్ )** :గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో సత్తుపల్లి మండలం, రామ గోవిందపురం గ్రామానికి చెందిన తాడిపర్తి అచ్చమ్మ ఇల్లు కూలిపోగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆమెకు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని, బియ్యం ప్యాకెట్లు, తదితర నిత్యవసర సరుకులను ఏర్పాటు చేసి గ్రామ నాయకులు చేత అందజేసి అండగా ఉంటామని హామీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాస రెడ్డి, రామ గోవిందపురం గ్రామ సర్పంచ్ బీతి శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షులు తోట నరేష్ బాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గాయం రాంబాబు, రామిశెట్టి శివ, అడ్డాల బాబురావు బేతి మహేష్ తదితులున్నారు.

# వైరా నది ప్రవాహాన్ని పరిశీలించిన జెడ్పీ ఛైర్మన్



**మధిర,జులై28(మనం న్యూస్):** ఇటీవల కురుస్తున్న బారి వర్షాల కారణంగా మధిర శివాలయం వద్ద ప్రవహిస్తున్న వైరా నది ప్రవాహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించిన జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ వసంత కుమార్, మరియు వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిపి బీరవల్లి రఘు



**కల్లూరు జులై28(మనం న్యూస్)**:వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, అధిక వర్షాలతో అధిక చలి ద్వారా వ్యాపించే జ్వరాలు, వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే పాటించాలని తెలియజేసారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,ఇంటిలోని నిరంతరం పరిశుభ్రంగా పరుస్తూ దోమలకు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి చెత్తా చెదారాన్ని బయటకు పంపించే విధంగా పాత వస్తువులలో నిల్వ నీరు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.మన ప్రాంతాలలో చుట్టుపక్కల నీరు లేకుండా జాగ్రత్త పడాలని, పక్క వారు అపరిశుభ్రంగా ఉన్నా కానీ మనకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు.అలా ఉన్నట్లయితే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు . తక్షణమే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని, సైడ్ డ్రైనేజీలలో నిల్వ లేకుండా ఆహారాన్ని ఇతరత్రా పదార్థాలను పడవేయకుండా చాలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

# బదిలీపై వెళుతున్న రఘురామిరెడ్డికి సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 28 (మనంప్రతినిధి):** జనరల్ మేనేజర్ (అండర్ గ్రౌండ్) మైన్స్ కార్పొరేట్ పదోన్నతితో బదిలీ పై వెళుతున్న వై రఘురామిరెడ్డిని ఘనంగా పుష్పగుచ్చం మరియు శాలువాలతో కొత్తగూడెం జిఎం ఆఫీస్ లోని అధికారులందరూ ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా జిఎం ఎం షాలేంరాజు మాట్లాడుతూ, రఘురామిరెడ్డి కంపెనీకి చేసిన సేవలను గురించి కొనియాడారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎస్ ఓ టు జిఎం జివి కోటిరెడ్డి, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, డీజిఎం (ఈ అండ్ ఎం) వి.వెంకటేశ్వర్లు, డీజిఎం (ఫైనాన్స్) కే. హన సమలత, డీజీఎం (ఐ ఈ డి) ఎన్ యోహాను, ఏరియా స్టోర్ ఇంచార్జ్ కె.వి.ఆర్.ప్రకాష్, గ్రూప్ ఇంజనీర్ ఉపేందర్, క్వాలిటీ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్ మదన్ మోహన్ పర్చేస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ బి.మాధవ్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, జి.సుధాకర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి. థావుర్యా నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు. రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ సి హెచ్ పి)లో.... మైన్స్ కార్పొరేట్ పదోన్నతిపై బదిలీ పై వెళుతున్న వై రఘురామిరెడ్డిని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ సి హెచ్ పి)లో వీడ్కోలు సన్మాన సభ హెచ్ ఓ డి వి వెంకటేశ్వర్లు డిజిఎం ఈ అండ్ ఎం అధ్యక్షతన, ఆర్ సిహెచ్ పి అధికారులు, ఉద్యోగులు మరియు కార్మిక ప్రతినిధులు సమక్షంలో ఘనంగా పుష్పగుచ్చంతో శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పదోన్నతితో బదిలీపై వెళ్తున్న రఘురామిరెడ్డి ఆర్ సి హెచ్ పిలో ఉత్పత్తికి, రవాణాకు విశేషమైన తోడ్పాటు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ విశ్వేశ్వర రావు ఎస్ ఈ(ఈ అండ్ ఎం), అజ్మీర శ్రీనివాస్ డిప్యూటీ ఎస్ ఇ(ఈ అండ్ ఎం) మరియు ఫోర్మాన్స్, లింగాల శ్రీనివాస్, కేశవరెడ్డి, ఎం శ్యామ్ కిరణ్, జి.రాజేశ్వర్ రావు పిఎ, ఆఫీసు స్టాఫ్, టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ షేక్ గౌస్ ఏఐటియుసి పిట్ సెక్రెటరీ జై గట్టయ్య ఐ.ఎన్.టి.యు.సి పిట్ సెక్రెటరీ పి.బిక్షపతి, బి.ఎం.ఎస్ పిట్ సెక్రెటరీ కే.కుమారస్వామి, మరియు ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రీషన్ కు ఆర్థిక సహాయం



**కల్లూరు జులై28(మనం న్యూస్):** మండల పరిధిలో శుక్రవారం యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఎలక్ట్రిషన్ నల్లగట్ల దాసు కు మండల ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్నాశి బాలరాజు చేతుల మీదుగా అందజేశారు.ఇటీవల కాలంలో దాసు పక్షవాతమునకు గురై అనారోగ్యం పాలుకావడంతో తోటి ఎలక్ట్రిషన్ కార్మికుడు ఇబ్బందుల్లో ఉన్న విషయమును గమనించి తమ వంతు చేయూతనివ్వాలని ఉద్దేశంతో యూనియన్ సహాయ సహకారాలతో అతనికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ధర్నాశి బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా అతని యొక్క ఆరోగ్య పరిస్థితి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అతను త్వరగా కోలుకోవాలని కోరారు.ఫిజియోథెరపీ క్రమం తప్పకుండా చేయించుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వం నుండి కార్మిక శాఖ ద్వారా అనారోగ్యంగా ఉన్నప్పుడు ఇచ్చే ఆర్థిక సహాయం అందించేందుకు యూనియన్ తప్పకుండా కృషి చేస్తుందని తెలియజేశారు. ఏమాత్రం అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని కమిటీ పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జూపూడి జయరాజు,ప్రధాన కార్యదర్శి సూరి,సహాయ కార్యదర్శి రామడుగు హరి, ప్రచార కార్యదర్శి ఇల్లూరి రవి,గౌరవ సలహాదారులు నరసింహ చారి, యూనియన్ మీడియా ఇంఛార్జి దాసరి డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అంగీకారం లేకుండా ఇష్టానుసారంగా పీరీల కొట్టం

## ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుందని తహశీల్దార్‌కు ఫిర్యాదు



**ఇల్లందు, జూలై 28 (మనం న్యూస్):** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని అర్ అండ్ అర్ కాలనీ 12వ వార్డు రాజు గృహం పక్కన ఆసుర్ ఖానా పీరీల కొట్టం నిర్వహించడం జరిగిందనీ ఆ పీరీల కొట్టము వల్ల స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ. ఆరోపిస్తూ విశ్వహిందూపరిషత్, బాజరంగ్ దళ్ అధ్వర్యంలో శుక్రవారం స్థానిక తాసిల్దార్ కమిషనర్ లకు వినతి పత్రాలు అందజేశారు. వారికి స్థానిక ప్రజల అనుమతి లేకుండా హిందూ ఇళ్ల మధ్యలోఇష్టానుసారంగా పీరీల కొట్టం నిర్వహించడం జరిగిందనీ ఆరోపించారు. ఇట్టి ఆశిర్ఖానా నీ అర్ అండ్ అర్ కాలనీ ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది కాబట్టి ఆ ఆశిర్ఖానా పీరీల కొట్టం ఎ ం ట న ే తొ ల గి య ా ల ని వి శ్వ హి ం ద ా పరిషత్ బజరంగ్దళ్ డి ‌ ా ం డ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇల్లందు మండల అధ్యక్షులు వేముల రాజేశ్వరరావు ఖమ్మం విభాగ్ సంయోజక్ రాములోనియా బజరంగ్ దళ్ సభ్యులు రజాత్ కోరి శివకుమార్ సంతోష్ ప్రశాంత్ సంతు పాసి పాల్గొన్నారు...

# శీనన్న సైన్యం ఆధ్వర్యంలో...మున్నేరు ముంపు బాధితులకు అన్నదానం



**ఖమ్మం, జూలై 28(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపు మేరకు పొంగులేటి శీనన్న సైన్యం ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్నేరు ముంపు బాధితులకు శుక్రవారం ఖమ్మం నగరంలోని బొక్కల గడ్డ, మంచికంటి నగర్, జూబ్లీక్లబ్ ఏరియా, గొల్లబజార్ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, బాణాల లక్ష్మణ్, కొప్పెర ఉపేందర్, అర్వపల్లి శివ, తాళ్ళూరి హనుమంత రావు, మొగిలిచర్ల సైదులు, చల్లా రామకృష్ణ రెడ్డి, తోట ప్రసాద్, అప్పిరెడ్డి, కాంపాటి రమేష్, ఉపేందర్, యువనేత గోపి, ఎస్.కె. నాగుల్ మీరా, నవాజ్ తదితరులు ఉన్నారు.